# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :104 EDITOR:CHERUKU UPENDAR, DATE : FRIDAY 18 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 104 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శుక్రవారం 18 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


## లాటరీ పద్ధతిలో ఇళ్లు కేటాయింపు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

గ్రేటర్ హైదరాబాద్‌లో ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా.. ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ నగర ప్రజలకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఎప్పటి మిగతా 2 లో...


## మాజీ ప్రధాని వాజ్‌పేయికి గవర్నర్ తమిళిసై నివాళి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్, రాజ్‌భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంగార్భంగా ప్రధానిగా,విదేశాంగ మంత్రిగా గాందేయవాదిగా అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను గవర్నర్ మననం చేసుకున్నారు.

## సోషల్ మీడియాలో.. గులాబీ జాబితా





హైదరాబాద్ ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాజకీయాల్లో కీలక నిర్ణయాలు తీసుకోవడంలో కేసీఆర్ స్టైలే వేరు. ప్రత్యర్థి పార్టీలను పక్కన పెట్టి వ్యూహాలు రచించటంలో తానుకు తానే సాటి..తన ఆలోచనలతో విపక్ష పార్టీలను చాలా సులువుగా బోల్తా కొట్టించేస్తారు. ఏదైనా విషయం ఉంటే కుండ బద్దలు కొట్టినట్లే మాట్లాడతారు. ఆయన ఒక నిర్ణయం తీసుకున్నారు అంటే ఆ నిర్ణయం అమలు అయ్యేంత వరకు ఎవరికి అర్థం కాదు కూడా. మరి కొద్ది నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకే ఆయన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు స్కెచ్ రెడీ చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే జిల్లాల వారీగా గట్టి అభ్యర్థుల మీద ఆయన ఫోకస్ పెట్టడమే కాదు...ఎవరైనా మార్చాల్సిన అభ్యర్థుల గురించి కూడా ఆయన పూర్తి క్లారిటీతో ఉన్నారు. వారం పది రోజుల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు తొలి జాబితా రెడీ అయిపోయిందనే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఓ జాబితా కూడా తెగ వైరల్ అవుతుంది. ఇప్పటికే 80 మందికి పైగా అభ్యర్థులతో కూడిన జాబితాను త్వరలోనే ప్రకటించి..ప్రత్యర్థులకు సవాల్ విసిరేలా కేసీఆర్ ఇప్పటికే ఆయన కసరత్తులు చేస్తున్నారు. ముహుర్తాలు, వాస్తు గట్టిగా నమ్మే కేసీఆర్ శ్రావణ మాసం ప్రారంభంలో ఆ జాబితాను విడుదల చేసే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. ఈ లిస్ట్ లో సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీ చేసే స్థానాలు కూడా ఉన్నాయి. చాలా వరకు సిట్టింగులకు అవకాశం కల్పించగా..కొన్ని చోట్ల మిగతా 3 లో...

## గులాబీ గూటికి పొంగులేటి అనుచరులు



ఖమ్మం, - ప్రభాత సూర్యుడు

ఖమ్మం జిల్లా నుంచి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అనుచరులు షాకిస్తున్నారు. ఒక్కొక్కరుగా తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. తాజాగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుంగు అనుచరుడు, భద్రాచలం నియోజక వర్గంలో తాను పార్టీలో చేరక ముందే అభ్యర్థిగా ప్రకటించేసిన తెల్లం వెంకట్రావు పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో పొంగు లేటితో పాటు రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 2014 నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిశా నిర్దేశంలో నడిచిన ఆయన షాక్ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీలో మిగతా 2లో...

## అందరికీ సంక్షేమ పథకాలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ భవన్ లో ఖమ్మం జిల్లా చేరికల సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పాల్గోన్నారు. కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భారత రాష్ట్ర సమితిలో తిరిగి చేరారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పట్టుకొని వెళ్లడం అంటే కుక్కను పట్టుకొని గోదారిని ఈదడం లాంటిదనే విషయం మన వెంకట్రావు కి నెల రోజుల్లోనే అర్థమైంది. పార్టీలో తిరిగి చేరుతున్నందుకు ఆయనకు అభినందనలు. ఆయనతోపాటు ఆయన ద్వారా చేరిన పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్తును పార్టీ చూసుకుంటుంది. ఒకప్పుడు కొమురం భీం కోరుకున్న జల్, జంగల్, జమీన్ నినాదం స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నది. ఒక్క వర్షాకాలంలోనే కోటి ఎకరాల జమీన్ లో పంటను తెలంగాణ ఈరోజు సాగు చేస్తుంది. తెలంగాణ మొత్తంగా భూమాత పచ్చ చీర కట్టుకున్నదా అన్న తీరుగా పంటలు పండిస్తున్నది మన రైతాంగం. ఒకప్పుడు మనం అనుకునే తెలంగాణ కోటి రతనాల వీణ... ఈరోజు కోటి ఎకరాల మాగానంగా మారింది. ఇది కేసీఆర్ వల్లనే సాధ్యమైంది. ఒకప్పుడు మంచం పట్టిన మన్యం అనే వార్తలు వస్తుండే ...ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉన్నదా... ఇంటింటికి నీరు ఇవ్వాలన్న లక్ష్యాన్ని సాధించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్. మన ముఖ్యమంత్రి జాతిని మేల్కొల్పిన తర్వాత మిషన్ భగీరథను మిగతా 2లో...

## ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల ఖరారు ?

### ఇకపై ఏపీ నుండే తన రాజకీయ ప్రస్థానం మొదలు

### కర్ణాటక నుండి రాజ్యసభకు..



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిలను ఖరారు చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్టానం సూచించినట్లే షర్మిల తన పార్టీని విలీనం చేయడంతో పాటు ఇకపై ఏపీ నుండే తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టేందుకు సిద్దమైనట్లు చెప్పున్నారు. ఇప్పటికే ఈ మేరకు చర్చలు కూడా పూర్తి కాగా ఇప్పుడు షర్మిల గ్రీన్ సిగ్నల్ తో ఈ విలీనం కథ సుఖాంతం కాబోతున్నట్లు సమాచారం. వైఎస్ ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సిద్దమయ్యారా అంటే నిన్న మొన్నటి మిగతా 2లో...

## టిక్కెట్ కోసం రూ.50 వేలతో దరఖాస్తు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు రెడీ అవుతోంది. అభ్యర్థుల ఎంపికపై తొలి జాబితా రెడీ అయిపోయిందని ప్రచారం జరుగుతోంది. కానీ కొత్తగా అభ్యర్తుల కోసం దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయిచింది. దరఖాస్తు ధరను రూ. యాభై వేలుగా నిర్ణయించారు. ఈ మొత్తం కట్టి సీటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే రిజర్వ్డు నియోజకవర్గాల్లో దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు మాత్రం రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేదు. అలాగే.. బీసీ నేతలు మాత్రం రూ. పాతిక వేలు కడితే సరిపోతుంది. అలా ఎంత మంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. ఖచ్?చతంగా దరఖాస్తు చేసుకున్న వారికే టిక్కెట్ల పరిశీలన ఉంటుందని టీ పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. పద్దెనిమిదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మిగతా 2లో...

### సిటీలో స్టీల్ బ్రిడ్జి

## ట్రాఫిక్ కు చెక్... 19న ప్రారంభం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

నిత్యం రద్దీతో పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు ఫ్లై ఓవర్ల నిర్మాణాలతో ట్రాఫిక్ కష్టాలను తగ్గించే ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం. ాఖీఆఖ కింద నగరంలో సిగ్నల్ ఫ్రీ సిటీ లక్ష్యంగా చేపట్టిన 32 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి రాగా.. నగర కిర్తీకిరిటంలో మరో కలికితురాయి లాంటి స్పెషల్ ఫ్లై ఓవర్ రెడీ అయింది. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం కింద 30 వేల కోట్ల రూపాయలతో పలు పై వంతెనలు, అండర్ పాస్ లు నిర్మించింది. ఇప్పటివరకు 32 ప్రాజెక్టులు అందుబాటులోకి రాగా.. 33వ ప్రాజెక్టుగా ఇందిరా పార్క్ నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి నగరవాసులకు అందుబాటులోకి వస్తోందిలోయర్ ట్యాంక్ బండ్ నుంచి వీఎస్టీ వరకు 2.6 కిలోమీటర్ల దూరంలో 5 జంక్షన్లతో ఎవరైన ఆర్టీసీ క్రాస్ రోడ్డు దాటి విద్యానగర్ వైపు వెళ్లాలంటే అరగంట టైం పడుతుంది. ఆ దూరాన్ని మరింత చేరువచేసేలా జంక్షన్లు జామ్ కాకుండా వాటిపై నుంచి దక్షిణ భారతంలోనే అతిపొడవైన 2.6 కిలోమీటర్ల స్టీల్ బ్రిడ్జిని ప్రభుత్వం నిర్మించింది. నిత్యం రద్దీ ఉండే ఇందిరాపార్కు, ఎన్టీఆర్ స్టేడియం, అశోక్ నగర్, మూవీ థియోటర్ల జంక్షన్ ఆర్టీసీ క్రాస్ రోడ్, బస్ భవన్, వీఎస్టీ వరకు ఈ స్టీల్ వంతెనతో ట్రాఫిక్ సమస్య తీరనుందిఇరుకైన ఈ రోడ్డుమార్గంలో కాంక్రీట్ మిగతా 2లో...

### 50 రోజులలో దొరికిన

## మూడు చిరుతలు

### ఆపరేషన్ చిరుత సక్సెస్



తిరుమల- ప్రభాత సూర్యుడు

తిరుమలలో నడక మార్గంలో ఏర్పాటు చేసిన బోనులో మరో చిరుత చిక్కింది. గత వారం తిరుమల మెట్ల మార్గంలో తల్లిదండ్రులతో కలిసి వెళుతున్న లక్షిత అనే చిన్నారిని చిరుత చంపేసింది. దీంతో టీటీడీ ఆపరేషన్ చిరుత పేరుతో చిరుతల్ని బంధించే కార్యక్ర మాన్ని చేపట్టింది. తిరుమలలో చిరుతల మిగతా 2లో...

# గులాబీ గూటికి పొంగులేటి అనుచరులు

(మొదటి పేజీ తరువాయి)
చేరనున్నారు. 2018లో బీఆర్ఎస్ నుంచి భద్రాచలం ఎమ్మెల్యేగా తెల్లం వెంకటరావు పోటీ చేశారు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో పరాజయం పాలయ్యారు. పొంగులేటినే గత ఎన్నికల్లో టిక్కెట్ ఇప్పించడంతో ఈ సారి ఆయన పార్టీలో లేకపోతే టిక్కెట్ రాదేమోనన్న ఉద్దేశంతో పొంగులేటి వెంట నడిచారు. తను ఏ పార్టీలో చేరిన తన అనుచరులందరికీ టిక్కెట్లు ఇప్పిస్తానని ఆయన చెబుతూ వస్తున్నారు. అయితే కాంగ్రెస్ లో చేరిన తర్వాత అందరికీ టిక్కెట్లు ఇప్పించడం కష్టంగా మారింది. భద్రాచలం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ఉండటంతో తనకు మళ్లీ అవకాశం రాదని తెల్లం వెంకట్రావు ఫీలయ్యారు. అదే సమయంలో బిఆర్ఎస్ కీలక నేతలు వెంకట్రావును సంప్రదించారు. దీంతో ఆయన పార్టీ మారిపోవాలని నిర్ణయించుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి కాంగ్రెస్ లో చేరిన తర్వాత కాంగ్రెస్ లో నేతల మధ్య అసంతృప్తి పెరుగుతోంది. ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్? ప్రచార కమిటీ కో చైర్మన్? గా పొంగులేటి నియమితులయ్యారు. నిజానికి కాంగ్రెస్ లో చేరే ముందే పలు నియోజకవర్గాలకు పొంగులేటి అభ్యర్థుల్ని ప్రకటించారు. అలా ప్రకటించిన చోట్ల టిక్కెట్లు కేటాయించలేరు. అశ్వారావుపేట అభ్యర్థిగా జారే ఆదినారాయణను పొంగులేటి ప్రకటించారు. కానీ అకక్కడ కాంగ్రెస్‌లో తాటి వెంకటేశ్వర్లు ఉన్నా?. పొంగులేటి 2014లో వైసీపీ తరపున ఖమ్మం ఎంపీగా గెలిచిన సమయంలో వైసీపీ తరపున అశ్వారావుపేట నుంచి తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత పొంగులేటి వెంట టీఆర్ఎస్?లో చేరారు. 2018 ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీచేసి ఓడిపోయారు. అక్కడ టీడీపీ తరపున గెలిచిన మెచ్చా నాగేశ్వరరావు ఆ తర్వాత బీఆర్ఎస్? లో చేరగా, తనకు పార్టీలో ప్రాధాన్యత లేదంటూ గతేడాది తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లోలో చేరారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పటి నుంచే పొంగులేటిని విభేదించి ఆయనకు దూరంగా ఉన్నారు. దీంతో తన వర్గం అభ్యర్థిగా జారే ఆదినారాయణను పొంగులేటి ప్రకటించారు. ఆ తర్వాత పరిణామాల్లో ఆయన కూడా కాంగ్రెస్? లో చేరారు. అయినా గత విభేదాల దృష్ట్యా తాటిని పొంగులేటి దూరం పెడ్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సత్తుపల్లి లీడర్? డాక్టర్? మట్టా దయానంద్ పరిస్థితి కూడా దాదాపు ఇలాగే ఉంది. 2014లో సత్తుపల్లిలో వైసీపీ తరపున పోటీ చేసి, కొద్ది ఓట్ల తేడాతో సండ్రపై ఓడిపోయారు. తర్వాత పొంగులేటి వెంట అప్పటి టీఆర్ఎస్? చేరారు. 2018లో టీఆర్ఎస్? తరపున టికెట్ ఆశించినా దక్కలేదు. కొద్ది నెలల క్రితం పొంగులేటితో విభేదించి, ఆయన కంటే ముందుగానే దయానంద్? కాంగ్రెస్ లో చేరారు. సత్తుపల్లి పర్యటనకు రెండ్రోజుల ముందు కూడా పొంగులేటిని దయానంద్? కలిసి సన్మానించారని, అయినా కావాలనే పొంగులేటి దూరం పెట్టారని ఆయన అనుచరులు చెబుతున్నారు. దీనిపై 8 ప్రశ్నలతో సోషల్? మీడియాతో పోస్టింగులు పెట్టారు. అటు పొంగులేటి అనుచరులు.. ఇటు కాంగ్రెస్ నేతలు కూడా... ఉక్కపోతకు గురి అవుతూండటంతో.. ఖమ్మం కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందా అన్న చర్చ ప్రారంభమయింది.

# ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల ఖరారు ?

(మొదటి పేజీ తరువాయి)
వరకూ ఏవేవో ఊహాగానాలు వినిపించాయి. షర్మిల పార్టీ విలీనానికి సిద్ధమే కానీ ఆమె రాజకీయాలు తెలంగాణలోనే ఉండాలని పట్టుబడుతున్నారని, తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆమె రాకను వ్యతిరేకిస్తున్నారని, దీంతో కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆమెను ఏపీకి వెళ్లాలని పట్టుబడుతున్నట్లు ప్రచారం జరిగింది. అయితే, ఇప్పుడు వైఎస్ఆర్టీపీ, కాంగ్రెస్ వర్గాల నుండి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకా రం షర్మిల షాకింగ్ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ వారం లేదా ఈ నెలాఖరున ఈ విలీనం కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు లోటస్ పాండ్ వర్గాల సమాచారం. నిజానికి ముందుగా ఆగస్టు 12న దీనికి ముహూర్తం పెట్టుకున్నా షర్మిల నిర్ణయం ఆలస్యం కావడంతో ఆ ముహూర్తానికి ఇది అమలు కాలేదు.అయితే, ఇప్పుడు ఈ స్థానంలో మరో ముహూర్తం కోసం చూస్తున్నారట. ఇప్పటికే కాంగ్రెస్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనానికి సంబంధించి అన్ని చర్చలు పూర్తి కాగా విలీనం వలన ఆమెకి చేకూరే ప్రయోజనాలపై కూడా చర్చలు పూర్తి అయ్యాయని తెలిసింది. షర్మిలను కర్ణాటక నుండి రాజ్యసభకు పంపడంతో పాటు ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ప్రకటించనున్నట్లు తెలుస్తుంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎంపికైన అనంతరం ఇద్దరు పాత కాంగ్రెస్ నేతలను మళ్ళీ పార్టీలోకి తీసుకొచ్చి షర్మిల మైలేజీ పెంచే ప్రణాళిక కూడా ఒకటి కాంగ్రెస్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.

# టిక్కెట్ కోసం రూ.50 వేలతో దరఖాస్తు

(మొదటి పేజీ తరువాయి)
తర్వాత కాంగ్రెస్ ఎన్నికల కమిటీలో స్క్రీనింగ్ నిర్వహిస్తారు.కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా అధికారంలో లేకపోవడంతో పార్టీ నిర్వహణకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నిధుల సమస్య ఏర్పడటంతో ... వినూత్న మార్గాల ద్వారా పార్టీ నేతల నుంచే నిధులు సమీకరిస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో టిక్కెట్ల కోసం దరఖాస్తులు చేసేవారి దగ్గర అప్లికేషన్ ఫీజులు వసూలు చేస్తూ వస్తున్నారు. తెలంగాణలోనూ అదే పద్దతి పాటిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి నలుగురు ఐదుగురు నేతలు పోటీ పడుతూంటారు. టిక్కెట్ కావాలంటే దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేయడంతో అందరూ అప్లికేషన్లు కొని.. దరఖాస్తు చేసుకోవాలి.

రిజర్వుడు కేటగరి సీట్లను మినహాయించినప్పటికీ.. పార్టీకి ఈ అప్లికేషన్ల ద్వారానే ఒకటి రెండు కోట్ల వరకూ నిధులు లభిస్తాయన్న అభిప్రాయం ఉంది.ఆగస్టు 18 నుంచి 25 వరకు ఎమ్మెల్యే టికెట్ ఆశావహుల నుంచి అప్లికేషన్లు స్వీకరించనుంది. ఓసీ అభ్యర్థులైతే రూ.50 వేలు, బీసీలైతే రూ.25 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు దరఖాస్తు రుసుము లేదని తెలిపింది. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంత మంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ తెలిపింది. అయితే అప్లై చేసుకున్న వారికే టికెట్ల కేటాయింపు ఉంటుందని సమాచారం. దరఖాస్తులను పరిశీలించి ఎన్నికల్లో టికెట్లను కేటాయిస్తారని సమాచారం. ఆగస్టు 25 వరకు వచ్చిన దరఖాస్తులను కాంగ్రెస్ ఎన్నికల కమిటీ స్క్రీనింగ్ చేస్తుంది. ఈ సారి ఎలాగైనా తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రయత్నాలు చేస్తుంది. కర్ణాటక ఫలితాల ప్రభావం తెలంగాణ ఉంటుందని భావిస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం ఒత్తిడి పెరుగుతోంది. నిజానికి కాంగ్రెస్ లో అభ్యర్థుల కసరత్తు చాలా కాలంగా నడుస్తోంది. ఎవరెవరికి టిక్కెట్లు ఇవ్వాలన్న దానిపై పూర్తి స్థాయిలో ఓ నిర్ణయానికి వచ్చారని చెబుతున్నారు. తొలి జాబితా సిద్ధమయిపోయిందని ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు కేవలం ఫార్మాలిటీ కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారని చెబుతున్నారు. పలువురు నేతలకు టిక్కెట్లు హామీ ఇచ్చి ఇప్పటికే పార్టీలో చేర్చుకున్నారు. వారు కూడా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.కాంగ్గెస్ పార్టీ సీనియర్లు చాలా మంది తాము కూడా దరఖాస్తు చేసుకోవాలా అన్న మీమాంసలో ఉన్నారు. అయితే దరఖాస్తుకు వెల పెట్టింది.. టీ పీసీసీ కాదని.. హైకమాండేనని.. అందరూ డబ్బులు పెట్టి దరఖాస్తు చేసుకోవాల్సిందేనని చెబుతున్నారు.

# 50 రోజులలో దొరికిన మూడు చిరుతలు

(మొదటి పేజీ తరువాయి)
సంచారంతో గత కొన్ని రోజుల నుంచి భయాందోళన నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తిరుమలలో బోనులో మరో చిరుత చిక్కింది. ఇటీవల ఓ చిరుత చిక్కగా.. తాజాగా, గురువారం ఉదయం మరో చిరుత బోనులో చిక్కింది. నామాలగవి దగ్గర చిరుతను అధికారులు బంధించారు. రెండు నెలల్లో మూడు చిరుతలను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. 4 రోజుల కింద ఒకటి.. ఇవాళ మరో చిరుత చిక్కడంతో కొంత ఉపశమనం లభించినప్పటికీ.. ఇంకా 2-3 చిరుతలు నడకమార్గంలో సంచరిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.4 రోజుల కిందట నరసింహస్వామి ఆలయం దగ్గర్లోనే ఏర్పాటు చేసిన బోనుకు చిరుత చిక్కింది. మిగతా వాటిని కూడా బంధించి మరోచోట వదిలిపెట్టేందుకు ఆపరేషన్ చిరుత కొనసాగించారు.. ఈ క్రమంలోనే 3 చోట్ల బోన్లు ఏర్పాటు చేస్తే ఇవాళ మళ్లీ ఓ చిరుత చిక్కినట్లు అధికారులు తెలిపారు. అధికారులు మొత్తం 3 చోట్ల ట్రాప్‌లు పెట్టగా.. నరసింహస్వామి ఆలయ సమీపంలో ఒకటి ఏర్పాటు చేశారు. మోకాలి మిట్ట దగ్గర మరో ట్రాప్, మొదటి ఘాట్‌రోడ్డు 35వ మలుపు దగ్గర కూడా ఒక బోన్ ఏర్పాటు చేశారు. ఈ ఆపరేషన్ సత్ఫలితాన్నిచ్చి మరో చిరుత చిక్కింది. తిరుమల అలిపిరి మార్గంలో 7వ మైలు శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం సమీపంలో ఇటీవల నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి లక్షితను చిరుత బలితీసుకుంది. దీంతో అలర్టయిన తిరుమల తిరుపతి దేవస్థానం.. మెట్ల మార్గంలో ఆంక్షలను కూడా విధించింది.

చిన్నారులకు మధ్యాహ్నం నుంచి మెట్ల మార్గంలో ప్రవేశాన్ని నిషేధించింది. అంతేకాకుండా భక్తులకు కర్రలను కూడా అందజేస్తోంది. అయితే, చిన్నారి ఘటన తరువాత తిరుమలకొండపై ఓ చిరుత బోనుకు చిక్కగా.. నామాలగవి ప్రాంతంలో మరో చిరుత సంచరించడం, ఈ క్రమంలోనే మెట్ల మార్గంలో ఎలుగుబంటి కనపడటం కలకలం రేపింది. దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం.. భక్తుల రక్షణ కోసం పలు కీలక చర్యలు తీసుకుంటోంది. సిబ్బందిని మోహరించడంతోపాటు, భక్తులకు కర్రలు పంపిణీ చేయడం, చిరుతలను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటోంది.ఇటీవల బోనులో చిక్కిన చిరుత.. కాగా దొరికిన చిరుతల్లో చిన్నారిని చంపేసినది ఏది అనేది ఇప్పుడు తేలాల్సి ఉంది. సోమవారం బోనులో పడిన చిరుత ఐదారేళ్ల వయసు ఉంటుందంటున్నారు. గురువారం దొరికింది కూడా పెద్దదే అంటున్నారు. ఈ చిరుతను కూడా తిరుపతిలోని ౹ా౦ జూకి తీసుకువెళ్తారు. ఈలోపు చిరుతల పాదముద్రలు.. మిగతా రిపోర్టుల ఆధారంగా పాపను చంపింది ఏది అనేది తేలుస్తారు..

# అందరికీ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)
ఆదర్శంగా తీసుకొని జల్జీవన్ మిషన్ కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టింది కాంగ్రెస్ పాలిత చతిస్గడ్ రాష్ట్రంలో... గోదావరి అవతల ఉన్న ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందా . మరి తెలంగాణలో నాలుగు లక్షల 50 వేలు ఎకరాల పోడుభూమి పట్టాలు ఇచ్చినట్లు ఛత్తీస్గఢ్ల ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న చత్తీస్గడ్ లో రైతుబంధు రైతు బీమా ఉన్నదా . 24 గంటల ఉచిత విద్యుత్తు వ్యవసాయ రంగానికి అక్కడ ఉన్నదా . పండించిన పంట మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వం కొంటె మరి కాంగ్రెస్ చత్తీస్గడ్ లో కొంటున్నదా. కాంగ్రెస్ పాలిత చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటను అమ్ముకుంటున్నారు. మరి రైతులకు సహాయం చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలి . కమ్యూనిస్టులు, నక్సలైట్లు ఒకప్పుడు చెప్పిన సమస్య స్థాపన ఇప్పుడు జరుగుతున్నది. రాష్ట్రంలో పెరుగుతున్న సంపద... సృష్టించబడుతున్న సంపద... పట్టణాలు.. పల్లెలల అంతరం లేకుండా పెరుగుతున్నది. అన్ని వర్గాల వారికి... సమాజంలోని అందరికీ అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయి . 60 ఏళ్లు అధికారంలో ఉండి 200 పెన్షన్ ఇచ్చినవాడు.. ఈరోజు నాలుగు వేలు ఇస్తా అంటే ఎట్ల నమ్మాలి. అధికారంలోకి రాలేనోడు 4000 కాదు 40 వేలు ఇస్తాం అన్న ప్రజలు నమ్మరు . పేద, బిక్కి, చిన్న సన్నకారు రైతులకు మూడు గంటల కంటే ఎక్కువ కరెంటు వద్దన్న పిసిసి ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నారు. పేద రైతులకు సంక్షేమ పథకాలు ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అవసరమా ఆలోచించాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కూడా రైతుబంధు వస్తది. మిషన్ భగీరథ నీళ్లు వస్తవి... ఆసరా పెన్షన్ వస్తది... కల్యాణ లక్ష్మి వస్తది... షాది ముబారక్ వస్తది. అవన్నీ జేబులో పెట్టుకొని కెసిఆర్ తిట్టడం.. విమర్శ చేయడం అలవాటుగా మారింది. కాంగ్రెస్ పార్టీకి... అందులోని నాయకులకి పదవులు రాకపోవడమే ప్రజల సమస్యగా చిత్రీకరిస్తే... ప్రజలు ఆదరించరన్న విషయం కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి. గిరిజనులకి 10% రిజర్వేషన్ పెంచిన ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం.

పోడు భూములకు పట్టాలు ఇచ్చి ,గిరిజనులకు పంచాయతీలు ఏర్పాటు చేసి స్వయం పాలన అధికారం ఇచ్చి, రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసిఆర్ డి కాదా ఆలోచించాలి. యాదాద్రి స్థాయికి తగ్గకుండా భద్రాద్రి రామాలయ అభివృద్ధిని మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తారు.. కచ్చితంగా ఆ బాధ్యత మేమే తీసుకుంటాం. తిరిగి అధికారంలోకి రాగానే... భద్రాద్రి రాముడి గుడిని అద్భుతంగా పునర్నిర్మిస్తాం..ఎవరికీ ఈ అనుమానాలు అవసరం లేదు . 60 సంవత్సరాల పాటు అధికారం వెలగబెట్టి ప్రజలకు సంక్షేమం.. అభివృద్ధి అందజేయని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు వేయాలి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడే కొత్తగా వచ్చినట్లు మరొకసారి అవకాశం అడుగుతున్న మోసపూరిత వైఖరిని ప్రజలు గుర్తించాలని అన్నారు.

# లాటరీ పద్ధతిలో ఇళ్లు కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)
నుంచో ఊరిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మరో వారం రోజుల్లో మె?దలు పెట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రగతిభవన్‌లో కేటీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఆ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అధికారులకు పలు సూచనలు చేశారు. మురికివాడల్లో నివసిస్తున్న పేదల గుడిసెలు తొలగించి అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించామని.. ఇప్పటికే 4,500 మంది లబ్ధిదారులకు ఇళు అందజేసామని చెప్పారు. మరో 70 వేల ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వచ్చిన అప్లికేషన్ల ఆధారంగా ఇంటింటి సర్వే చేసి అర్హులను ఎంపిక చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ ప్రక్రియ దాదాపు కొలిక్కి వచ్చిందనన్న కేటీఆర్.. ఇప్పటి వరకు లెక్కతేలిన అర్హుల పేర్లతో వారంలో లాటరీ తీసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని జీహెచ్ఎంసీకి అధికారులకు సూచించారు.అయిదు నుంచి ఆరు దశల్లో అక్టోబరు నాటికి మొత్తం ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలన్నారు. అర్హుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలన్నారు. లాటరీ రోజునే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, ఇంటి తాళాలు ఇచ్చేట్లు విధానాన్ని రూపొందించాలన్నారు. సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునే పేదలకు రూ.3 లక్షల ఆర్థికసాయం అందుతుందని, అర్హుల నుంచి గృహలక్ష్మి పథకానికి అప్లికేషన్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ప్రకటనతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఇళ్లులేని పేదలకు ఆశలు చిగురిస్తున్నాయి.

# సిటీలో స్టీల్ బ్రిడ్జి

## ట్రాఫిక్ కు చెక్... 19న ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)
ఫ్లై ఓవర్ కంటే స్టీల్ బ్రిడ్జి నిర్మాణం మేలని ఇంజనీర్లు నిర్ణయం తీసుకున్నారు. 2020 జులై 10న శంకుస్థాపన జరిగినా 2021 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. రెండున్నరేళ్లలో పూర్తైన స్టీల్ బ్రిడ్జి 4 లైన్ల రోడ్ తో ఏర్పాటు చేశారు. 450 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 12,500 మెట్రిక్ టన్నుల ఇనుముతో దీన్ని నిర్మించారు. సన్నటి ఐరన్ పిల్లరు 81 ఉంటే 426 దూలాలు నిర్మించినట్లు ఇంజనీర్లు తెలిపారు. నగరంలో మరో మైలురాయిగా నిలిచే ఫ్లై ఓవర్ తమ నియోజకవర్గంలో రావడంపై స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ మార్గంలో రోజూ లక్ష వాహనాలు నడుస్తూ ఉంటాయి. సాధారణంగా తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీద నుంచి వచ్చే వాహనాలు ఓయూ, నల్లకుంట వైపు వెళ్లాలంటే 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. వాహనాల డెన్సిటీ ఎక్కువ ఉండటంతో పాటు జంక్షన్లు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ టెన్షన్ షరామాములే ఇక్కడ. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో 2.6 కిలోమీటర్ల దూరమైన లోయర్ ట్యాంక్ నుంచి వీఎస్టీ వరకు 5 నిమిషాల్లో వెళ్లొచ్చు. అంటే అరగంట జర్నీలో 25 నిమిషాల సమయం ఆదా అవుతుంది. దీనిపై వాహనాదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో పలు చోట్ల ఫ్లై ఓవర్ల పై నుంచి మెట్రో లైన్ ఉంది. కానీ ఇక్కడ మెట్రో రైలు పై నుంచి ఈ బ్రిడ్జి నిర్మించారు. మెట్రో లైన్ పై నుంచి వెళుతున్న తొలి ఫ్లైఓవర్ గా ఈ వంతెన ప్రత్యేకత దక్కించుకుంది. కాంక్రీట్ ఫ్లైఓవర్లతో పోలిస్తే స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చు ఎక్కువైె తక్కువ టైంలో పూర్తి చేయొచ్చు. 2020 జులై 10న ఈ ఫ్లైఓర్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. 2021 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. కేవలం రెండున్నర ఏళ్లలో 4 లైన్ల రోడ్‌తో స్టీల్ బ్రిడ్జి నిర్మించారు. రూ.450 కోట్ల అంచనా వ్యయం కాగా 12,500 మెట్రిక్ టన్నుల ఇనుమును ఉపయోగించారు. సన్నటి ఐరన్ పిల్లర్లు 81, 426 దూలాలు నిర్మించారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీద నుంచి వచ్చే వాహనాలు ఓయూ, నల్లకుంట వైపు వెళ్లాలంటే 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. జంక్షన్లు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో 2.6 కిలోమీటర్ల దూరమైన లోయర్ ట్యాంక్ నుంచి వీఎస్టీ వరకు 5 నిమిషాల్లో వెళ్లొచ్చు. నగరంలో పలు చోట్ల ఫ్లై ఓవర్ల పై నుంచి మెట్రో లైన్ ఉంటుంది. కానీ ఇక్కడ మెట్రో లైన్ పైనుంచి వెళ్లేలా ఈ బ్రిడ్జి నిర్మించారు. సిటీలో మెట్రో లైన్‌పై నుంచి వెళ్తున్న తొలి ఫ్లైఓవర్ గా ఈ వంతెన ప్రత్యేకత దక్కించుకుంది. కాంక్రీట్ ఫ్లైఓవర్లతో పోలిస్తే స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చు ఎక్కువైె, కానీ తక్కువ టైంలో నిర్మాణాలను పూర్తి చేయొచ్చు. వందేళ్లకు పైగా మన్నిక ఉంటుందట. ఆగస్టు 19న ఈ ఇందిరా పార్క్ టూ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. నగరంలో మరో మైలురాయిగా నిలిచే ఫ్లై ఓవర్ తమ నియోజకవర్గంలో రావడంపై స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. మన్నిక కూడా దాదాపు వందేళ్ల పై మాటే అంటున్నారు ఇంజనీర్లు. ఆగస్టు 19 న ఈ ఇందిరా పార్క్ టూ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

## సంపాదకీయం

# పార్లమెంట్ బరిలోకి మరో గాంధీ

2024 సార్వత్రిక ఎన్నికల రణరంగంలో ప్రియాంక గాంధీ అడుగుపెడతారని పార్టీ కార్యకర్తలు ఆశిస్తున్నారు. వయోభారం, అనారోగ్యం కారణాలతో ఈసారి ఎన్నికల బరికి సోనియా దూరంగా ఉంటారని చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రియాంక ఆరంగేట్రంపై వస్తున్న వార్తలు సర్వత్రా ఆసక్తి కల్గిస్తున్నాయి. నానమ్మ ఇందిరా గాంధీ పోలికలను పుణికిపుచ్చుకున్న ప్రియాంక గాంధీ..ఎన్నికల్లో పోటీ చేయాడనికి ప్రియాంకకు అన్ని అర్హతలు, అనుభవం ఉందంటూ ఆమె భర్త రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలే ఈ తాజా చర్చకు ఊతమిచ్చాయి. ఇన్నాళ్లుగా అటు తల్లి సోనియా గాంధీకి, ఇటు సోదరుడు రాహుల్ గాంధీకి చేదోడువాదోడుగా నిలుస్తూ.. ఎన్నికల వేళ ఆ ఇద్దరి తరఫున ప్రచారం చేస్తూ వచ్చిన ప్రియాంక గాంధీ.. ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీపై 2019లోనే పెద్ద చర్చ జరిగింది. వారణాసి నియోజకవర్గంలో బరిలోకి దిగి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే సవాల్ విసురుతారని కూడా కథనాలు వెలువడ్డాయి. పార్టీ ఆదేశిస్తే తప్పకుండా ఎన్నకల్లో పోటీ చేస్తానంటూ 2019 ఎన్నికల ప్రచారం సందర్భంగా అమేథీలో ఆమె వ్యాఖ్యానించారు. కానీ ఆమె కేవలం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యారు. పక్కపక్కనే ఉన్న రాయ్‌బరేలి, అమేథీ నియోజకవర్గాల్లో తల్లీకొడుకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 2004 నుంచి వరుసగా గెలుస్తూ వచ్చారు. అయితే 2019లో రాహుల్ గాంధీ అమేథీలో ఓటమిపాలయ్యారు. దక్షిణాదిన పార్టీకి ఊపు తేవాలన్న ఉద్దేశంతో కేరళలోని వాయనాడ్ స్థానం కూడా పోటీ చేయడం వల్ల ఆ స్థానంలో గెలుపొంది పార్లమెంటులోకి అడుగు పెట్టారు. తద్వారా లోక్‌సభలో ఇద్దరు గాంధీలు (సోనియా, రాహుల్) ప్రతిపక్షంలో కీలక పాత్ర పోషిస్తూ వచ్చారు. ఈసారి సోనియా గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ తరుణంలో ఆమె స్థానంలో కుమార్తె ప్రియాంక ఎన్నికల రణక్షేత్రంలోకి అడుగుపెట్టాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి తీవ్రమైన డిమాండ్ ఉంది. ఆరోగ్యం సహకరిస్తే సోనియా గాంధీని పెద్దల సభ (రాజ్యసభ)కైనా పంపించవచ్చని, ప్రియాంక పోటీ చేస్తే కాంగ్రెస్ క్రేజ్ మరింత పెరుగుతుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.రాజకీయాల్లో పలుకుపడి కల్గిన కుటుంబం నుంచి ఒకరి కంటే ఎక్కువ మంది ఉన్నారంటే.. పవర్ సెంటర్లకు ఆస్కారం ఏర్పడుతుంది. కాంగ్రెస్‌లో సోనియా గాంధీ 2019 వరకు క్రియాశీలంగా వ్యవహరిస్తూ పార్టీలో, గాంధీ పరివారంలో పవర్ సెంటర్‌గా నిలిచారు. 2019 ఎన్నికల సమయంలో బాధ్యతలు రాహుల్ గాంధీకి అప్పగించినప్పటికీ.. పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేదన్న కథనాలు వచ్చాయి. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న తన ఆలోచనలను దశాబ్దాలుగా పార్టీలో పాతుకుపోయిన పాతతరం నేతలు అమలు చేయనీయలేదని రాహుల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. పార్టీ నాయకత్వ పగ్గాలను వదిలేసిన రాహుల్, తర్వాత పరోక్షంగా పార్టీపై పట్టు బిగించారు. పాతతరం నేతలకు పొగపెట్టారు. 23 మంది నేతలు జీ-23గా మారి సోనియా గాంధీకి లేఖ రాయడం వెనుక రాహుల్ దూకుడే కారణమన్న విషయం తెలిసిందే. తర్వాతి క్రమంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4,080 కిలోమీటర్ల మేర భారత్ జోడో పేరుతో చేపట్టిన పాదయాత్ర పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. రాహుల్ గాంధీ రాజకీయాలను ఆటవిడుపుగా చూస్తారని, ఆయనకు పరిణితి లేదని ప్రత్యర్థులు చేసిన ప్రచారం, ముద్రను ఈ పాదయాత్ర ద్వారా కొంతవరకు చెరిపేసుకోగలిగారు. తొలుత ప్రధాని అభ్యర్థిగా సొంతపార్టీలోనే సీనియర్ నేతల విశ్వాసం పొందలేకపోయిన రాహుల్ గాంధీ ఇప్పుడు మిత్రపక్షాలతో కలిపి ఏర్పాటు చేసిన కూటమి నుంచి కూడా సానుకూలత పొందగల్గుతున్నారు.. ఇప్పటికే ప్రజాక్షేత్రంలో రాహుల్ గాంధీతో సమానంగా? ఇంకా చెప్పాలంటే కొన్ని అంశాల్లో కాస్త ఎక్కువగానే ప్రియాంక గాంధీకి ఆదరణ కనిపిస్తుంది. ప్రజలు ఆమెలో ఉక్కు మహిళగా పేరొందిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీని చూస్తున్నారు. చూడ్డానికి మాత్రమే కాదు, వేషభాషలు, మాట్లాడే తీరు కూడా నానమ్మను తలపించేలా ఉంటాయి. ఈ మధ్యనే జరిగిన హిమాచల్, కర్నాటక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రియాంక ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారానికి బాధ్యత వహించి, అక్కడ పార్టీకి విజయాన్ని అందించడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే కర్ణాటకలో రాహుల్ గాంధీ 21 సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించగా? ప్రియాంక గాంధీ 25 సభలు, రోడ్‌షోలలో ప్రసంగించారు. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పార్టీ ప్రచారంలో ప్రియాంక ముఖ్య పాత్ర పోషించబోతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆమె సహజసిద్ధమైన ఆకర్షణ, అయస్కాంత తేజస్సు, స్పష్టమైన వ్యక్తీకరణ వంటి ప్రతిభ, నైపుణ్యాలు సమాజంలోని విభిన్న వర్గాలను ఆకట్టుకునేలా చేస్తున్నాయని ప్రియాంక ఎదుగుదలను నిశితంగా గమనిస్తున్నవారు అంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించకపోయినప్పటికీ.. ఆమె నేతృత్వంలో పార్టీ బలోపేతం కావడం, గతం కంటే పుంజుకోవడాన్ని ఇందుకు ఉదాహరణలుగా చూపిస్తున్నారు. ఈ ప్రత్యేకతలు ఆమెను పార్టీలోనే కాదు, కుటుంబంలోనూ మరో పవర్ సెంటర్‌గా మార్చేందుకు దోహదపడతాయి. అదే జరిగితే.. రాహుల్ భవితవ్యం ప్రశ్నార్థకంలో పడుతుంది. పార్టీ లేదా కుటుంబం ప్రియాంక గాంధీకి ఏమాత్రం అవకాశం కల్పించినా.. పరోక్షంగా రాహుల్ గాంధీ విఫలం చెందినట్టు అంగీకరించాల్సి వస్తుంది. ఇవన్నీ ప్రస్తుతం ప్రియాంక రాక సందర్భంగా ఎదురవుతున్న సందేహాలు, సవాళ్లు, ప్రశ్నలు. అన్నాచెల్లెళ్లు రాహుల్ ? ప్రియాంక ఇద్దరూ ఎన్నికల బరిలో నిలిచి పార్టీ శ్రేణులను ఉత్తేజితం చేస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ప్రియాంకను రాయ్‌బరేలి నుంచి, రాహుల్ గాంధీ వాయనాడ్ నుంచి పోటీ చేస్తే ఉత్తర, దక్షిణ భారతదేశాల్లో పార్టీకి ఊపొస్తుందని సలహాలు, సూచనలు కూడా వినిపిస్తున్నాయి. వీటన్నింటికీ మించి మహిళా శక్తి పార్టీకి అనుకూలంగా మారుతుందని, దేశ జనాభాలో సగం ఉన్న మహిళలను ఆకట్టుకోవడంలో ప్రియాంక కీలక పాత్ర పోషిస్తారని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి. మరోవైపు కుటుంబ రాజకీయాలు, రాజకీయ వారసత్వాల గురించి పదే పదే విమర్శలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకత్వం, గాంధీ కుటుంబం ప్రియాంక ఆరంగేట్రంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్టీ వర్గీకరణ చేస్తామంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ ఖండించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.పోలీసులు దిష్టిబొమ్మను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా శరత్ నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎస్టి వర్గీకరణ చేస్తా అనడం గిరిజన్ లో చిచ్చు పెట్టి లేనిపోని రాజకీయాలకు తెరలేపుతున్న రేవంత్ రెడ్డిని తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు. కాంగ్రెస్ అధిష్టానం దీన్ని గ్రహించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కు తీసుకునే విదంగా మందలియ్యాలి అని కోరారు.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ కి గిరిజనుల ఓట్లు తగ్గుతాయని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి గిరిజనులకు క్షమాపణ చెప్పకుంటే త్వరలో గాంధీ భవనం ముట్టడిస్తామని హెచ్చరించారు.

# సోషల్ మీడియాలో గులాబీ జాబితా

(మొదటిపేజీ తరువాయి)

కొత్త వారికి కూడా ఛాన్స్ ఇవ్వబోతున్నారని టాక్ నడుస్తోంది. ఇప్పుడు మొత్తం 78 మంది అభ్యర్థుల పేర్లతో ఉన్న లిస్ట్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఉమ్మడి అదిలాబాద్: సిర్పూర్ - కోనేరు కొనప్ప, చెన్నూరు - బాల్క సుమన్, ఆసిఫాబాద్ - అత్రం సక్కు, ఆదిలాబాద్ - జోగు రామన్న, బోథ్ - రాథోడ్ బాపు రావు, నిర్మల్ - ఇంద్రకరణ్ రెడ్డి, ముదోల్ - విఠల్ రెడ్డిఉమ్మడి నిజామాబాద్: ఆర్మూర్ - జీవన్ రెడ్డి, బోధన్ - షకీల్ అహ్మద్, జుక్కల్ - హనుమంత్ షిండే, బాన్సువాడ - పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి - జాజుల సురేందర్, నిజామాబాద్ అర్బన్ - గణేష్ బిగాల ,నిజామాబాద్ రూరల్ - బాజిరెడ్డి గోవర్ధన్, బాల్కొండ - వేముల ప్రశాంత్ రెడ్డికరీంనగర్: కోరుట్ల - కల్వకుంట్ల విద్యాసాగర్ రావు/సంజీవ్, జగిత్యాల - సంజయ్, మంథని - పుట్టా మధు, కరీంనగర్ - గంగుల కమలాకర్, సిరిసిల్ల - కేటీఆర్, మానకొండూరు - రసమయి బాలకిషన్, హుస్నాబాద్ - సతీష్ కుమార్, రామగుండం - కొరుకంటి చందర్ఉమ్మడి మెదక్: సిద్దిపేట - తన్నీరు హరీష్ రావు, నారాయణఖేడ్ - ఎం భూపాల్ రెడ్డి, నర్సాపూర్ - చిలుముల మదన్ రెడ్డి, పఠాన్ చెరు - గూడెం మహిపాల్ రెడ్డి, దుబ్బాక - కొత్త ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ - కేసీఆర్ఉమ్మడి రంగారెడ్డి: మేడ్చల్ - చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి - మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ - కేపీ వివేకానంద, కూకట్ పల్లి - మాధవరం కృష్ణారావు, ఇబ్రహీంపట్నం - మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎల్బి నగర్ - దేవిరెడ్డి సుదీర్ రెడ్డి, మహేశ్వరం - సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్ర నగర్ - ప్రకాష్ రెడ్డి, శేరిలింగంపల్లి - అరికేపుడి గాంధీ, చేవెళ్ల - కాలె యాదయ్య, వికారాబాద్ - మెతుకు ఆనంద్, తాండూర్ - పైలట్ రోహిత్ రెడ్డిఉమ్మడి హైదరాబాద్: ముషీరాబాద్ - ముఠా గోపాల్, అంబర్ పేట - కాలేరు వెంకటేష్, ఖైరతాబాద్ - దానం నాగేందర్, జూబ్లీహిల్స్ - మాగంటి గోపీనాథ్, సనత్ నగర్ - తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ - టి పద్మారావు,ఉమ్మడి మహబూబ్ నగర్: కొడంగల్ - పట్నం నరేందర్, నారాయణ్ పేట్ - ఎస్ రాజేందర్ రెడ్డి, మహబూబ్ నగర్ - వి శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల - సి లక్ష్మారెడ్డి, దేవరకద్ర - అల వెంకటేశ్వర రెడ్డి, మక్తల్ - చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వనపర్తి - సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గద్వాల్ - బండ్ల కృష్ణమోహన్, నాగర్ కర్నూల్ - మర్రి జనార్ధన్ రెడ్డి, కొల్లాపూర్ - బీరం హర్షవర్ధన్ఉమ్మడి నల్లగొండ: దేవరకొండ - రమావత్ రవీంద్ర కుమార్, మిర్యాలగూడ - నల్లమోతు భాస్కర్ రావు, హుజూరబాద్ - శానంపుడి సైదిరెడ్డి,

సూర్యాపేట - జి జగదీష్ రెడ్డి, నల్గొండ - కంచర్ల భూపాల్ రెడ్డి, భువనగిరి - పైలా శేఖర్ రెడ్డి, నకిరేకల్ - చిరుమర్తి లింగయ్య, తుంగతుర్తి - గాదరి కిషోర్, ఆలేరు - గొంగడి సునీత, మునుగోడు - కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిఉమ్మడి వరంగల్: పాలకుర్తి - ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట - పెద్ది సుదర్శన్ రెడ్డి, పరకాల - చల్లా ధర్మారెడ్డి, వరంగల్ పశ్చిమ - దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట - ఆరూరి రమేష్, భూపాల్ పల్లీ - గండ్ర వెంకటరమణారెడ్డిఉమ్మడి ఖమ్మం: పినపాక - రేగ కాంతారావు, ఇల్లందు - బానోత్ హరిప్రియ, ఖమ్మం - పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి - సండ్ర వెంకటవీరయ్య, అశ్వారావుపేట - మెచ్చా నాగేశ్వర రావు .

# రేషన్ డీలర్ల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

కోరుట్ల - ప్రభాత సూర్యుడు : రేషన్ డీలర్ల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మెట్పల్లి పట్టణంలోని ఆయన నివాసంలో కోరుట్ల పట్టణం, మండల రేషన్ డీలర్లు తమకు రూ 70 నుండి రూ 140 కమిషన్ పెంచి ఇతర పలు సమస్యలను పరిష్కరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని కోసం కృషి చేస్తున్నారన్నారు. రేషన్ డీలర్ల సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలుసని అందుకే వారికి కమిషన్ పెంచారని తెలిపారు. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు జేరుపోతుల శంకర్, బండ్ల సరోజన ,రేషన్ డీలర్లు బలిజ రాజారెడ్డి,



మగ్గిడి వెంకటి, నూనె నవీన్, ఎండి ఆరిఫ్, శ్రీమన్నారాయణ, ఎల్లంకి రమేష్, పసుల గంగా నరసయ్య ,శ్రీనివాస్, అంజయ్య, వెంకటేష్, చిన్నయ్య, లక్ష్మీనారాయణ, బలిజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలం
 డబుల్ బెడ్ రూమ్స్, ఫించన్లు, నిరుద్యోగభృతి వెంటనే విడుదల చేయాలి
- అందెల శ్రీరాములు డిమాండ్


రంగారెడ్డి ప్రభాత సూర్యుడు : రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమ సమయంలో సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. ఇవాళ ఆర్కేపురం, బాలాపూర్ మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లకుపైగా గడుస్తున్నా... లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్స్, ఫించన్లు, నిరుద్యోగభృతి ఇవ్వటం లేదని శ్రీరాములు యాదవ్ మండిపడ్డారు. పార్టీ మారిన మంత్రి సబితమ్మ... మహేశ్వరం నియోజకవర్గం హత్య రాజకీయాలకు అడ్డగా మార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో కారెక్కినా... నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేక పోయారని మండిపడ్డారు. జల్ పల్లి మున్సిపాలిటీలో యూట్యూబర్ భావజీర్ ను ఎంఐఎం మున్సిపల్ ఛైర్మన్, కొంతమంది బీఆర్ఎస్ గుండాలు హత్య చేస్తే మంత్రి ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమన్నారు. మీర్పేట్ కు చెందిన ఎస్టీ మహిళాను విచక్షణారహితంగా పోలీసులు కొడితే విద్యామంత్రి సబితారెడ్డి స్పందించకపోవడం విచారకరమన్నారు అందెల శ్రీరాములు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, ధీరజ్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తర్రె మల్లేష్ ఆర్కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, పిట్ట ఉపేందర్ రెడ్డి, బాణాల ప్రవీణ్, అధ్యక్షులు సిద్దూ ముదిరాజ్, ముంతా రాములు, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగె శంకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాధూరి వీరకర్ణారెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, శూరకర్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, గడ్డం వెంకటేష్, జోరాల ప్రభాకర్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాశ్, సంపత్, కొంతం లక్ష్మారెడ్డి, మహేందర్, ఎండీ నయీమ్, గణేష్ గౌడ్, హేమంత్ రెడ్డి, వెంకటేష్, సంతోష్, శ్రీనివాస్, సుదర్శన్, రమేష్ గౌడ్, సతీష్, కట్టెల శివ, స్వరూప, కొంతం జంగారెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం సహా మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మాతాశిశు మరణాల తగ్గింపులో

# తెలంగాణ నెంబర్ వన్

## - మంత్రి హరీష్ రావు

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రి హరీశ్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఈనాడు ఎండీ కిరణ్, రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ విజయేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..తహసిల్దార్, ఆర్డీవో భవనాలను రూ. 4.5 కోట్లతో నిర్మించిన రామోజీ ఫౌండేషన్ కు,సంస్థ ఛైర్మెన్ రామోజీ రావు కి ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు. ఇక్కడ ఆస్పత్రి నిర్మాణానికి కూడా ముందుకు రావడం సంతోషం. బాధితుల పక్షాన నిలవడంలో ఈనాడు, ఈటీవి సంస్థలు ఎప్పుడు ముందు ఉంటాయి. ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలను ఆదుకోవడం అభినందించదగ్గ విషయమని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతున్నది. హైదరాబాద్ ను చూస్తే న్యూయార్క్ నగరంలా కనిపిస్తున్నదని ఒక సందర్భంలో సినీహీరో రజనీకాంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ అవార్డులు తెలంగాణకు ఎన్నో వస్తున్నాయి. ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ 1 తెలంగాణ, వైద్యుల ఉత్పత్తిలో కూడా తెలంగాణ నెంబర్ 1. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు. కేసీఆర్ మరోసారి సీఎం కావాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నరు. ఎక్కడా లా అండ్ ఆర్డర్ సమస్య లేదు. 9 ఏళ్లలో అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్నారు. ఇబ్రహీంపట్నం ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేస్తాం, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. రంగారెడ్డి జిల్లాలో వచ్చే మెడికల్ కాలేజీతో వైద్యం, వైద్య విద్య అందుబాటులోకి వస్తుంది. మాతృ మరణాలు తగ్గించడం, శిశు మరణాలు తగ్గించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శం. నీతి ఆయోగ్ ర్యాంకుల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉందని అన్నారు.





రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లోల పాండు పుష్పగుచ్ఛాలు అందజేసి హరీష్ రావుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు పాండును ప్రత్యేకంగా అభినందించారు.

రంగారెడ్డి, ప్రభాత సూర్యుడు.

# మంత్రి మల్లారెడ్డి నుండి ప్రాణహాని ఉంది

## 30 కోట్ల భూమిని కాజేసేందుకు మంత్రి కుట్ర

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:

మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి లోని మంత్రి మల్లారెడ్డి కాలేజ్ ఎదురుగా ఉన్న 4.5 ఎకరాల భూమి సుంకరి కుటుంబం నుండి మేము కొన్నాం. సుంకరి కుటుంబానికి చెందిన 8 ఎకరాల భూమిలో మేం 4.5 ఎకరాలు కొన్నాం. మంత్రి మల్లారెడ్డి తన భార్య కల్పన పెరు మీద 8 ఎకరాల్లో 2 ఎకరాలు కొన్నారు. అయితే మొత్తం భూమి కాజేసేందుకు.. మంత్రి కుట్ర చేస్తున్నారని మర్రి వెంకట్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి లు ఆరోపించారు. భూమి వద్దకు వెళ్లిన మా పై మంత్రి, ఆయన అనుచరులు దాడి చేశారు. మంత్రి బామర్ది శ్రీనివాస్ రెడ్డి గన్ తో షూట్ చేస్తామంటూ.. బెదిరింపులు చేస్తున్నారు. భూ రికార్డుల నుండి మా పేరు తొలగించి.. అక్రమంగా మంత్రి వారి పేరు పై మార్చుకున్నారు. మా భూమి మాకు ఇప్పించాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. మంత్రి మల్లారెడ్డి నుండి మాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించి న్యాయం చేయాలంటూ.. సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేసారు. మంత్రి మల్లారెడ్డి చాలా మంది రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

## రౌడీ షీటర్ హత్యకేసును ఛేదించిన పోలీసులు

**- పోలీసులు అదుపులో నలుగురు నిందితులు**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్ లో జరిగిన రౌడీషీటర్ హత్య కేసును మాదాపూర్ పోలీసులు ఛేదించారు. పాత కక్షల కారణంగా ముగ్గురు వ్యక్తులు రౌడీషీటర్ను చంపినట్లు తేల్చారు. ఈ కేసులో ఆ ముగ్గురితో పాటు ట్రాన్స్ జెండర్ను అరెస్ట్ చేశారు. మాదాపూర్ పీఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ కేసు వివరాలు వెల్లడించారు. బోరబండ ప్రాంతానికి చెందిన నదీమ్ హుస్సేన్ ఫ్లవర్ డెకరేటర్గా పనిచేస్తున్నాడు. సనత్నగర్, బోరబండ పరిధిలో హత్య కేసుల్లో నదీమ్ నిందితుడిగా ఉన్నాడు. దీంతో బోరబండ పోలీసులు అతడిపై రౌడీషీట్ తెరిచారు. బోరబండ ప్రభుత్వ స్కూల్ ఏరియాకు చెందిన ఆటో డ్రైవర్ షేక్ అజీజ్ అహ్మద్ , సేల్స్మెన్ షేక్ రిజ్వాన్ , చెత్త సేకరణ చేసే మహేశ్ ముగ్గురూ ఫ్రెండ్స్. వీరికి నదీమ్తో పాత గొడవలు ఉన్నాయి. తన వ్యవహారాల్లో కలుగజేసుకుంటే చంపేస్తానని చాలాసార్లు అజీజ్ను నదీమ్ బెదిరించాడు. దీంతో నదీమ్ను చంపేందుకు అజీజ్ తన ఫ్రెండ్స్ రిజ్వాన్, మహేశ్తో కలిసి స్కెచ్ వేశాడు.ప్లాన్ ప్రకారం అజీజ్ ఓ కత్తిని ఆన్ లైన్లో ఆర్డర్ చేసి తన దగ్గర పెట్టుకున్నాడు. ఈ నెల 13న నదీమ్కు కాల్ చేసి తన ఫ్రెండ్ మహేశ్బర్త్ డే ఉందని.. పార్టీ చేసుకుందామని పిలిచాడు. ముందుగా అజీజ్, నదీమ్ ఇద్దరూ బైక్ పై మాదాపూర్ పరిధి భాగ్యనగర్ సొసైటీలోని ఖాళీ ప్రదేశానికి వెళ్లి మద్యం తాగారు. అర్ధరాత్రి దాటిన తర్వాత 2.30 గంటలకు రిజ్వాన్, మహేశ్అక్కడికి చేరుకున్నారు. అజీజ్, రిజ్వాన్తమ వెంట తెచ్చుకున్న కత్తులతో నదీమ్ పొట్ట, వీపు భాగాల్లో పొడిచారు. కత్తితో గొంతు కోశారు. ఆ తర్వాత ముగ్గురూ అక్కడి నుంచి పరారయ్యారు. అజీజ్ కేపీహెచ్ బీ కాలనీలో ఉండే తనకు తెలిసిన ట్రాన్స్ జెండర్ శ్యామలా దేవి(32) ఇంటికి వెళ్లాడు. రక్తపు మరకలు అంటిన షర్ట్ను అమెకు ఇచ్చాడు. ఆమె ఆ షర్ట్ను తగులబెట్టింది. ఇందుకోసం శ్యామలకు అజీజ్ డబ్బులు ఇచ్చాడు. మరోవైపు నదీమ్ హత్య ఘటనపై సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం నాలుగు టీమ్తో గాలించారు. అజీజ్ను లింగంపల్లిలో, రిజ్వాన్, మహేశ్ను తాండూరులో పట్టుకున్నారు. సాక్ష్యాలను మాయం చేయడమే కాకుండా నిందితుడికి ఆశ్రయం కల్పించిన శ్యామలా దేవిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 2 కత్తులు, 2 బైక్ లు, 4 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## ఆర్ కృష్ణయ్యను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం



జగిత్యాల - ప్రభాత సూర్యుడు : బిసి టైగర్ ఎంపీ ఆర్ కృష్ణయ్య జోలికి వస్తే మూల్యం తప్పదని ఎన్నికల ముందు బిసి ఆగ్రహం గురి కావొద్దు కేసీఆర్ కి బీసీ సంక్షేమ సంఘం హెచ్చరిక జారీ చేసిందని...జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో తహసిల్ చౌరస్తాలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగుల కనీస వేతనాలను చెల్లించాలని, ఒప్పంద ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని నిన్న విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించిన సందర్భంగా ఉద్యోగస్తుల నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి వెళ్లిన ఆర్. కృష్ణయ్యను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని వారన్నారు. ఒప్పంద ఉద్యోగుల న్యాయ బద్ధమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ వారు చేస్తున్న దీక్షను భగ్నం చేయాలని ప్రయత్నించిన పోలీసు చర్యల్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వం వెంటనే ఆ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆర్. కృష్ణయ్య ప్రజల మనిషి అని, ప్రజా ఉద్యమాలతో ఎదిగిన వ్యక్తి అని అందుకే ప్రజా ఉద్యమాలలో తన వంతుగా ముందుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సహకార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీకూరి శ్రీహరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, గొల్లపెల్లి మహిపాల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లబండిలోనే గిరిజన యువతికి ప్రసవం

అదిలాబాద్ – ప్రభాత సూర్యుడు :



అదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం ఉమార్ద గ్రామానికీ చెందిన నిండు గర్భిణీకు ప్రసవ వేదన తో నరకం ఎదురయింది. గురువారం అర్ధ రాత్రి పురిటినొప్పులతో బాధపడుతూ ఉమార్ద గ్రామానికీ చెందిన జుగ్నాక్ కవిత అనే గిరిజన మహిళ, ఆసుపత్రికి వెళ్లే క్రమంలో ఎడ్లబండిలోనే ప్రసవించింది. ఉమార్ద గ్రామానికీ రోడ్డు లేకపోవడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి వుంది. దీంతో గత్యంతరం లేక ఎడ్లబండిలోనే గర్భిణీనీ తీసుకుని ఆసుపత్రికి బయలుదేరారు కుటుంబ సభ్యులు. చిమ్మ చీకటిలో, రాళ్లురప్పల రహదారిపై ఎడ్లబండిలో ప్రయాణిస్తు మార్గమధ్యలోనే పండంటి బాబు కు జన్మనిచ్చింది. చిమ్మ చీకటిలో ఎడ్లబండిలోనే కొన్ని గంటల పాటు ప్రయాణించి బజార్హత్నూర్ ఆసుపత్రికి బాలింత,శిశువు చేరారు. తల్లి, బిడ్డలు క్షేమంగా వున్నారు. , బజార్హత్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సీనియర్ సిటీజేన్ల కృతజ్ఞతలు

**-అవయవ దానం పై అవగాహన సదస్సు**



జగిత్యాల - ప్రభాత సూర్యుడు : వయోవృద్ధులకు, వికలాంగులకు ప్రభుత్వం తరపున సంచార వైద్య వాహనాలను జిల్లా లో ఏర్పాట్లు చేయించిన రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ తరపున ఆ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,సంఘ ప్రతినిధులు ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరీర అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు.గురువారం అరవింద్ నగర్ లోని పట్టణ అసోసియేషన్ ఆవరణలో జరిగిన ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అవయవ దానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. శరీరంలోని 200 అవయువాలు, కణజాలంను దానం చేయవచ్చున్నారు .కళ్ళ, గుండె, కాలేయం, మూత్ర పిండాలు, ఊపిరి తిత్తులు, క్లొమం,పెద్ద పేగు, చిన్న పేగు,ఎముకలు, మూలు గను దానం చేయవచ్చున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలో జీవన్ దాన్ కార్యక్రమం నిమ్స్లో ఏర్పాటుచేశారని, ఆరోగ్యవంతులైన అన్నీ వయసులవారు అవయవ దానానికి అర్హులే నని మరొకరికి పునర్జన్మ నూతన జీవిత అవకాశాలు మెరుగు పరిచే విధంగా మానవతా స్పూర్తితో మను షులంతా అవయవదానంకు ముందుకు రావాలని కోరారు.జగిత్యాల పట్టణంలో ప్రముఖ సీనియర్ సిటీజేన్ రాయంచ ప్రభాకర్ ,ఆయన భార్య శరీర దానాలకు వారు బ్రతికి ఉండగానే అంగీకారాన్ని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులను అభినందించారు. సినీ నటుడు జగపతిబాబు ప్రపంచ అవయవ దినోత్సవం అవగాహన సదస్సులో అవయవ దానం చేస్తానని ప్రకటించడం స్పూర్తిదాయకమన్నారు. ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా గౌరవ సలహాదారు జీ.ఆర్. దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెలముల ప్రకాశ్, కార్యదర్శులు పి.అశోకరావ్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు పి.సతీష్ రాజు,కార్యదర్శి మానాల కిషన్,జిల్లా నాయకులు సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఎక్బాల్, మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పంబాల రాం కుమార్, టీ బీసీ జేఏసీ జిల్లా యువజన అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బండారి విజయ్ , జిల్లా మహిళా జేఏసీ అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, కార్య దర్శి పుప్పాల విజయ, వివిధ యవజన, మహిళా, విద్యార్థి సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.

### పొంగులేటి ముఖ్య అనుచరుడు

# తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాక్

**ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక**



హైదరాబాద్ /ఖమ్మం – ప్రభాత సూర్యుడు : కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడు అయిన తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాకిచ్చారు. నిన్న మొన్నటి వరకు పొంగులేటితో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన.. అంతర్గత విబేధాలతో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో హైదరాబాద్‌లో తన అనుచరులతో కలిసి ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల నుంచి కూడా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని వ్యాఖ్యా నించారు. కాంగ్రెస్ స్వభావం తెలుసు కోవడానికి తెల్లం వెంకట్రావుకు నెలకంటే ఎక్కువ సమయం పట్టలేదని అన్నారు. తెల్లం వెంకట్రావు 2014లో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓడి పోయారు. ఆయన అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ భద్రాచలం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2018 సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కొన్నినెలల నుంచి పొంగులేటితో కలిసి తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి అక్కడి నేతల వ్యవహారశైలితో తెల్లం ఇబ్బందిపడ్డారని తెలుస్తున్నది. తన రాజకీయ భవిష్యత్తుపై పొంగులేటి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని, పార్టీ వ్యవహారాల్లో తనకు స్థానం కల్పించకపోవడం, పార్టీ ఒంటెద్దుపోకడలు అనుసరించడం వంటి కారణాలతో తెల్లం వెంకట్రావు పార్టీని వీడుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లో చేరిన కొద్దిరోజుల్లోనే పొంగులేటి ముఖ్యఅనుచరుడు పార్టీని వీడడం ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చనీయాంశమైంది. తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీని వీడడం పొంగులేటికి అపప్రథ అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

**- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా, వినతి పత్రం**



కోరుట్ల – ప్రభాత సూర్యుడు : బీఆర్ఎస్ పార్టీఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు..గురువారం బీజేపీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ (టివి) ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ బీజేపీ నేతలుస్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నేతలు మాట్లాడుతూ బూటకపు హామీలతో గద్దెనెక్కిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు.. అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు.. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, మహిళలకు పావులా వడ్డీ రుణాలు వెంటనే ఇవ్వాలన్నారు.. భూమిలేని దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వాలని, రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తూ వారికి పనిముట్లు యంత్రాలను సబ్సిడీపై పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.. ఆనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్,పట్టణ ప్రధాన కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మోలుమూరి రాజమౌళి, కౌన్సిలర్ మాడవేణి నరేష్,నాయకులు యాదగిరి బాబు, పంచర్ విజయ్, ఆకుల రంజిత్, ఇందూరి తిరుమల వాసు, పీసరి నర్సయ్య ,మాసం ప్రసాద్, పిసరి అనిల్ ,బింగి వెంకటేష్ ,నల్ల రాజు ,ఎల్లాల నారాయణరెడ్డి ,రాజేందర్, శరత్ ,తోట రాజేష్, గిన్నెల అశోక్ ,దామ రాజేష్ ,అక్మల్బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్,నాయకులు చెట్లపల్లి సాగర్, గోనెల రాజశేఖర్, గుండేటి సాయికుమార్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశ గడువు పొడిగింపు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశ గడువును ఇంటర్ బోర్డు మరోసారి పొడిగించింది. షెడ్యూల్ ప్రకారం ఫస్టియర్ ప్రవేశాల గడువు ఆగస్టు 16తో ముగిసింది. అయితే ఇంకా చేరని వారికోసం గడువును ఈ నెల 31 వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. అయితే ప్రైవేటు కళాశాలల్లో చేరేవారు ఆలస్య రుసుం కింద రూ.750 చెల్లించాలని, ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల కాలేజీల్లో చేరేవారు మాత్రం ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఇప్పటివరకు ప్రవేశాలు పొందని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

## ఎంసెట్ ఇంజినీరింగ్ ప్రత్యేక కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ ఎంసెట్ ఇంజినీరింగ్ ప్రత్యేక కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇటీవల రాష్ట్రంలో నాలుగు కాలేజీలు మంజూరు కాగా.. కొత్త కోర్సులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో షెడ్యూల్‌లో మార్పులు జరిగాయి. గురువారం నుంచి ఈ నెల 22 వరకు ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్ల అవకాశం కల్పించారు. ఈ నెల 26న ప్రత్యేక విడత ఇంజినీరింగ్ సీట్లను కేటాయించనున్నారు. ఈ నెల 27 నుంచి 29 వరకు విద్యార్థులు కాలేజీల్లో చేరేందుకు అవకాశం ఉండనున్నది.స్పాట్ అడ్మిషన్లకు 26న మార్గదర్శకాలు విడుదలకానున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా 19,049 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో కంప్యూటర్ కోర్సులకు చెందిన సీట్లు 4వేలకుపైగానే ఖాళీగా ఉన్నాయి. సీఎస్ఈలోనే 3వేలకుపైగా సీట్లు మిగిలిపోయాయి. సివిల్ ఇంజినీరింగ్‌లో 2505, ఈసీఈలో 2721, ఈఈఈలో 2630, ఐటీలో 1785, మెకానికల్‌లో 2542 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215